రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త



# చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలి

- చేవెళ్ల సెంటిమెంటును మరో మారు నిరూపించాలి
- బిఆర్ఎస్‌లో అవమానాలు భరించలేకే పార్టీ మారాను
- వికారాబాద్ జడ్పీ చైర్మన్ పట్నం సునితారెడ్డి వెల్లడి



చేవెళ్లలో నిర్వహించిన జన జాతర బహిరంగ సభలో మాట్లాడుతున్న వికారాబాద్ జడ్పీ చైర్మన్ పట్నం సునితారెడ్డి

**చేవెళ్ళ, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త**

చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించి చేవెళ్ల సెంటిమెంటును మరో మారు నీరుపించాలని వికారాబాద్ జడ్పీ చైర్మన్ పట్నం సునితారెడ్డి అన్నారు. సోమవారం చేవెళ్లలో ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి, చేవెళ్ల నియోజకవర్గ ఇంచార్జి పామెన భీంభరత్‌ల ఆధ్వర్యంలో నిర్వహించిన జనజాతర బహిరంగ సభలో సిఎం రేవంత్‌రెడ్డి,డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క, మంత్రులు పోన్నం ప్రభాకర్, పోంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీతక్క,శ్రీధర్‌బాబు, ఉత్తమకుమార్‌రెడ్డి ,శాసనసభ్యులు రామ్మోహన్‌రెడ్డి, మనోహర్‌రెడ్డి,ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి,వికారాబాద్ జిల్లా పరషత్ చైర్మన్ పట్నం సునితారెడ్డి,చేవెళ్ల కాంగ్రేస్ పార్టీ ఇంచార్జి పామెన బీంభరత్‌లు పాల్గోన్నారు. ఈ సందర్బంగా వికారాబాద్ జడ్పీ చైర్మన్ పట్నం సునితారెడ్డి మాట్లాడుతూ గతంలో బిఆర్ఎస్ పార్టీలో సరైన గుర్తింపులేదని, అవమానాలు బరించలేక పార్టీ మారాల్సి వచ్చిందన్నారు. కాంగ్రేస్ ప్రభుత్వం అమలు చేస్తున పథకాలను అకర్షితురాలై కాంగ్రేస్ పార్టీ తీర్ధం తీసుకున్నామన్నారు. చేవెళ్ల గడ్డ కాంగ్రేస్ పార్టీకి అండఅని, పార్టీకి పనిచేయాలన్నారు. పార్టీలో చిన్న చిన్న మనస్పర్దలు ఉంటే పక్కకు పెట్టి పార్టీ అభ్యర్ది కోసం పనిచేయాలన్నారు. సమస్యలను పక్కన పెట్టి ప్రతి ఒక్కరు పనిచే యాలన్నారు. పార్టీ మారిన నాయకులతో ఏలాంటి ఇబ్బందులుండవన్నారు.కాంగ్రేస్ పార్టీ అధికారిక కార్యక్రమాలను చేవెళ్ళ నుండి మొదలు పెట్టడం చేవెళ్ళ జనం అదృష్టమన్నారు. చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రేస్ అభ్యర్ది గెలుపుకోసం శక్తి వంచన లేకుండా పనిచేయాలన్నారు.



తండోపతండాలు జనాలు పాల్గోన్న దృశ్యం

## ఉపాదిహామీ పనుల లక్ష్యాలను వారంలో పూర్తి చేయాలి : కలెక్టర్ నారాయణరెడ్డి

**వికారాబాద్,ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:** జిల్లాలో ఉపాది హామీ పథకం కింద జరిగే పనుల లక్ష్యాలను వారంలో పూర్తి చేయాలనీ జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు. మంగళవారం జిల్లాలోని అన్ని మండలాల తహసీల్దార్ లు, ఎంపీడీఓ లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఉపాధిహామీ లో పని చేసే కూలీలను మోబిలైజే చేయడం, ఉపాది కల్పించడం, గ్రామానికి ప్రజలకు ఉపయోగ పడే పనులు చేయాలనీ అన్నారు. ప్రతి గ్రామా పంచాయతీ లో బిల్డింగ్ ల ఎఫ్‌టిఓ ను జనరేట్ చేయాలని, పెండింగ్ ఉన్న పనులను పూర్తి చేయాలనీ అధికారులను ఆదేశించారు. గ్రామాలలో జరిగే ఉపాది హామీ పనుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. బుధవారం నుంచి మొదలయ్యే ఇంటర్మీడియట్ పరీక్షలకు ఆయా మండలంలో ఉండే పరీక్ష సెంటర్లను సందర్శించాలని, పరీక్ష కేంద్రాల వద్ద సౌకర్యాలు చెక్ చేసుకోవాలని సూచించారు. ప్రతి రోజు పరీక్ష జరిగే సమయం లో సెంటర్ ను ఆకస్మికంగా తనిఖీ చేయాలని తహసీల్దార్లను ఆదేశించారు. కాపీ జరుగకుండా తగు జాగ్రతలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో ఎన్నికల నియమ నిబంధనలు పాటిస్తూ జిల్లా లో హోర్డింగ్స్, ప్లెక్సి లను 24 గంటలలో తొలగించాలని ఆదేశించారు. ఎన్నికల నియమాల ు పూర్తి స్తాయిలో పాటించాలని అధికారులను ఆదేశించారు.

# పాత తాండూరు ఫ్లైఓవర్‌కు లైన్ క్లియర్



**ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి :**

పాత తాండూరు రైల్వే వంతెన పనులకు మోక్షం లభించనున్నది. గతంలో కేవలం శిలాఫలకానికే పరిమితం కావడంతో విమర్శలకు దారి తీసింది. అయితే, కొత్త ప్రభుత్వం ఏర్పడటంతో వికారాబాద్, పాత తాండూరు రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జీల పనులకు శ్రీకారం చుట్టను న్నారు. తాండూరులో శాసనసభ్యులు బీ.మనోహర్‌రెడ్డి మార్చి 2న పనులకు భూమి పూజ చేయనున్నారు. రోడ్లు భవనాల శాఖ అధికారులు పూజా కార్యక్రమాలకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ వంతెనకు రూ.78 కోట్లను మంజూరు చేశారు. సత్యసాయి నిర్మాణ సంస్థ టెండర్ ద్వారా పనులు దక్కించుకున్నది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి క్లియరెన్స్ రావడం వల్ల వంతెన పనులు చకచకా చేపడితే రెండేండ్లలో పూర్తవుతుందని భావిస్తున్నార. అయితే, మున్సిపల్‌శాఖ నుంచి సంపూర్ణ సహకారం లేక సర్వే పనులు ముందుకు సాగడం లేదు. పట్టణంలోని డీఎస్పీ ఆఫీసు నుంచి పాత తాండూరు మర్రి చెట్టు వరకు కిలోమీటరు పొడవునా వంతెన నిర్మిస్తారు. మార్గమధ్యలో 98 భవనాలను, ఓ ఆలయం, పలు రేకుల షెడ్లు, 50 విద్యుత్ స్తంభాలను తొలగించనున్నారు. మిషన్ భగీరథ పైపులను కూడా తొలగించి మరో లైన్ నిర్మించాల్సి ఉంటుంది. మున్సిపల్, భగీరథ ఇంజనీర్లు సంయుక్త సహకారం అందించాలని అంటున్నారు. ఇండ్లు కోల్పోయిన నిర్వాసితులకు రూ.10.50 కోట్ల పరిహారం చెల్లించనున్నారు. పునరావాసం అంశంపై స్పష్టత కొరవడింది. భూసేకరణకు రూ.16 కోట్లు వెచ్చించనున్నారు. రెవెన్యూ, మున్సిపల్ శాఖలు సంయుక్త సర్వే ద్వారా నివేదికలు రూపొందిస్తాయి. రెవెన్యూశాఖ పరంగా ఎలాంటి అవరోధాలు లేవని అంటున్నారు. కానీ మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం వల్ల జాప్యం జరుగుతున్నదని విమర్శలు వస్తున్నాయి. ఇలా ఉండగా కొంతమంది వంతెన నిర్మాణాన్ని అడ్డుకుంటున్నా రని సమాచారం. ప్రజాప్రతినిధులు వారితో చర్చించి ఒప్పించి ప నులు సవ్యంగా సాగేలా చొరవ తీసుకోవాలని పలువురు సూచిస్తున్నారు.

### ఆదిశక్తికి నోటీసులు !

ఆర్అండ్‌బి రోడ్ల రిపేర్లలో పనులు దక్కించుకున్న నిర్మాణ సంస్థలకు నోటీసులు అందించేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. 2019లో యాలాల మండలం అగ్గనూరు నుంచి బషీరాబాద్ మార్గంలో రోడ్డు మరమ్మతు పనులను దక్కించుకున్న ఆదిశక్తి ఇంజనీరింగ్ నిర్మాణ సంస్థ అగ్రిమెంట్‌ను రద్దు చేసే యోచనలో ఉన్నారు. నాలుగేండ్లుగా పనులు సాగదీస్తున్న సదరు నిర్మాణ సంస్థ పెద్దేముల్ మండలం ఆత్కూర్, సిద్ధన్నమడుగు తండా పనులను కూడా చేపడుతున్న విషయం తెలిసిందే. ఈ రెండు పనులకు రూ.3.20 కోట్లు మంజూరు చేశారు. కానీ ఇప్పటి వరకు పనులు పూర్తి చేయలేకపోయారు. ఇటీవల అగ్గనూరు మార్గంలో పనులు సరిగ్గా చేయడం లేదంటూ ప్రజలు పెద్ద ఎత్తున రాస్తారోకో నిర్వహించారు. దాంతో నేతల్లో చలనం వచ్చింది. పనులు వేగమంతంగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి ఆదేశించారు. అయితే, ఆదిశక్తి సంస్థ కాంట్రాక్టర్ మొరాయిస్తుండటంతో అగ్రిమెంట్ రద్దు చేయాలని ఉన్నతాధికారులకు లేఖ రాసినట్లు డీఈఈ శ్రీనివాస్ తెలిపారు.

- మార్చి 2న పనులకు భూమిపూజ
- రూ.78 కోట్లు మంజూరు
- నిర్వాసితులకు పరిహారం కింద రూ.10.50 కోట్లు
- భూసేకరణకు రూ.16 కోట్లు, కూల్చివేతకు 98 భవనాలు

# నిమిషం నిబంధన మర్చిపోవద్దు

- నేటి నుంచే ఇంటర్ ప్రథమ, ద్వితీయ వార్షిక పరీక్షలు
- షాద్‌నగర్‌లో ఆరు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసిన అధికారులు
- ప్రథమ 2376, ద్వితీయ 2179 మంది విద్యార్థులు పరీక్షలకు సిద్ధం
- పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు. పకడ్బందీ ఏర్పాట్లు.



ఇంటర్ పరీక్ష కేంద్రం (ప్రభుత్వ జూనియర్ కళాశాల)

**షాద్‌నగర్, ఫిబ్రవరి 27, (ప్రభాతవార్త) :**

నిమిషం ఆలస్యమైతే పరీక్షా కేంద్రంలోకి అనుమతించరు. సంవత్సరం మొత్తం కష్టపడి చదివి పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు నిమిషం ఆలస్యమైన తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుంది. ప్రతి విద్యార్థి జీవితానికి ఎంతో ముఖ్యమైన పరీక్షలు రాస్తున్నందున నిమిషం నిబంధను మర్చిపోకుండా పరీక్షలకు సిద్ధమై అర్ధగంట ముందుగా పరీక్షకేంద్రాలకు చేరుకోవాలి. ముందుగానే పరీక్షా కేంద్రానికి చేరుకోవడం వల్ల ఎలాంటి ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయడానికి వీలవుతుంది. ఈ విషయంలో తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించి విద్యార్థులు సమయానికి పరీక్ష కేంద్రానికి చేరుకునేలా చూడాలి.

**సర్వం సిద్ధం...**

ఇంటర్ విద్యార్థుల భవితవ్యం నిర్ణయించే ఈ పరీక్షలకు అధికారులు సర్వం సిద్ధం చేసినట్లు షాద్‌నగర్ కస్టోడియన్ శ్రీకాంత్ తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. అదే విధంగా పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని, ఇతరులు ఎవ్వరు లోనికి అనుమతించబడదని ఆయన పేర్కొన్నారు. పరీక్షల సమయంలో జిరాక్స్ సెంటర్లను సహితం మూసివేయడం జరుగుతుందన్నారు. పరీక్ష సమయానికి అరగంట ముందుగా విద్యార్థులు పరీక్ష కేంద్రాల్లోకి చేరుకోవాలని, ఆలస్యమైన విద్యార్థులను లోపలికి అనుమతించబడదని ఆయన తెలిపారు. ప్రతి పరీక్ష కేంద్రంలో సీఎస్, డీఓలు, ఇన్విజిలేటర్స్, ఆఫీసు సిబ్బంది విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలిగించకుండా స్వేచ్ఛాయుతంగా ఎగ్జామ్స్ వ్రాసే విధంగా సౌకర్యాలు కల్పించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా మాస్ కాఫీయింగ్‌కు పాల్పడితే విద్యార్థులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

**ఆరు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు...**

షాద్‌నగర్ పరిధిలో మొత్తంగా 6 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. అందులో పట్టణంలోని ప్రతిభ, విజేత, విశ్వభారతి, విజ్ఞాన్, షాద్‌నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలతో పాటు మొగిలిగిద్ద ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు కొనసాగే పరీక్షలకు ప్రథమ సంవత్సరం చదివే విద్యార్థులు 2376 మంది, ద్వితీయ సంవత్సరం చేదివే వారు 2179 మంది విద్యార్థులు హాజరు కానున్నట్లు పరీక్షల కస్టోడియన్ శ్రీకాంత్ మీడియాకు వివరించారు.

# పదవ తరగతి పరీక్షలను సజావుగా నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి**

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి27,ప్రభాతవార్త :**

జిల్లాలో జరిగే పదవ తరగతి పరీక్షల నిర్వహణలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా సజావుగా నిర్వహించేందుకు చీఫ్ సూపరిడెంట్‌లు పూర్తి బాధ్యత వహించాలని కలెక్టర్ నారాయణ అన్నారు.మంగళవారం సమావేశం హాలు నందు విద్యాశాఖ ఆధ్వర్యంలో చీఫ్ సూపరిడెంట్‌లు ,మండల విద్యాధికారులకు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని మాట్లాడుతూ....జిల్లాలో జరిగే 10వ తరగతి పరీక్షల నిర్వహణపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు.పదవ తరగతి పరీక్షలు మార్చి 18 నుండి ఏప్రిల్ 2వరకు ఉంటాయని ,ఎక్కడ కూడా చిన్న సమస్య రాకుండా రూల్ ప్రకారం వెళ్లాలని,పరీక్షలకు సంబంధం లేని వ్యక్తులు ఎవరిని కూడా పరీక్ష హాలులోకి అనుమతించరాదని,మాస్ కాపియింగ్‌కు అవకాశం ఇవ్వరాదని తెలిపారు.పరీక్ష కేంద్రాల్లోకి మొబైల్స్,వాచ్,ఎలక్ట్రానిక్ వస్తువులను అనుమతించరాదని ఆయన తెలిపారు.పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని తెలిపారు.పరీక్ష కేంద్రాలలో ఫర్నిచర్,తాగునీరు ,విద్యుత్ సౌకర్యం ,టాయిలెట్లు,ఫ్యాన్లు అన్ని సౌకర్యాలు ఉండేలా చూడాలన్నారు.పరీక్షలను అధికారులందరూ సమన్వయంతో పనిచేసి ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.సమావేశంలో డిఈఓ రేణుకాదేవి ,రామ్ రెడ్డి,ఏసిజిఐ మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు,అధికారులు,తదితరులు పాల్గొన్నారు.




# విద్యా-శాఖ వింత పోకడ...

- సర్కార్ ఆదేశాలను పట్టించుకోని విద్యాశాఖ
- సర్దుబాటు పేరిట యథేచ్ఛగా అక్రమ డిప్యూటేషన్లు
- ఇప్పటికే పలు పాఠశాలలు బంద్
- మండలంలో 27మంది ఉపాధ్యాయులు డిప్యుటేషన్

**మాడ్గుల,ఫిబ్రవరి27,ప్రభాతవార్త:-**

విద్యాశాఖ అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు.సర్కరు ఆదేశాలనూ పట్టించుకోకుండా పని సర్దుబాటు పేరిట అక్రమ డిప్యుటేషన్ వేస్తున్నారు.ఈ అక్రమ డిప్యుటేషన్ పై విమర్శలు వ్యక్తమవుతున్నాయి.పాఠశాల విద్యను బలోపేతం చేయాలన్న సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇటీవల విద్యాశాఖ ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు.ప్రతి ఆవాస ప్రాంతంతో ప్రభుత్వ పాఠశాల ఉండాల్సిందేనని స్పష్టం చేశారు.అందుకు అనుగుణంగా పాఠశాలలు ఏర్పటు చేయడం,కావలిసిన ఉపాధ్యాయులను నియామకాలు చేపట్టేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోంది.ఇదే సమయంలో ప్రభుత్వ ఉపాధ్యాయులు డిప్యుటేషన్లను కూడా రద్దు చేసింది.అయితే విద్యాశాఖ అధికారులు మాత్రం ప్రభుత్వ ఆదేశాలకు విరుద్దంగా పనిచేస్తున్నారు.

**జీతం పల్లెలో...ఉద్యోగం పట్నంలో...**

పల్లెల్లో పోస్టింగ్ ఉన్న ప్రభుత్వ ఉపాధ్యాయులు పట్నంలో ఉద్యోగం కోసం వెళ్లిపోతున్నారు.డిప్యుటేషన్ పేరిట పట్టాణల్లో విధులు నిర్వహిస్తు పల్లెల్లో జీతాలు తీసుకుంటున్నారు.తమకున్న పలుకుబడి,రాజకీయ నాయకుల అండదండలు,ఉపాధ్యాయ సంఘాల మద్దతుతో అక్రమ డిప్యుటేషన్‌తో ఉపాధ్యాయులు పల్లెలను వదులుతున్నారు.దీంతో గ్రామీణ,గిరిజన తాండలలో పాఠశాలలు మూతబడుతున్నాయి.

**27మంది ఉపాధ్యాయులు డిప్యుటేషన్...**

మాడ్గుల మండలంలోని వివిధ పాఠశాలలో పని చేస్తున్న 27 మంది ఉపాధ్యాయులు మండలంతో పాటు కొందరు హైదరాబాద్ పరిసర ప్రాంతాలకు తమ పలుకుబడిని ఉపయోగించి డిప్యూటేషన్ పై వెళ్లారు.మండలంలోని ప్రాథమిక పాఠశాలలో పని చేస్తున్న 14 మంది ఉపాధ్యాయులు హైదరాబాద్ పరిసర ప్రాంతంలో ఉద్యోగం నిర్వహిస్తున్నారు.13మంది ఉపాధ్యాయులను మండలంలోని వివిధ పాఠశాలలో పని చేస్తున్నారు.14 మంది ఉపాధ్యాయులు ఇతర మండలంలో పని చేయడంపై మండలంలో పాఠశాలలు మూతపెట్టి ఇతర ప్రాతాలకు డిప్యుటేషన్ వెళ్లడం ఏంటని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు.




మూతపడిన నర్సంపల్లి పాఠశాల

**మూతబడ్డ పలు పాఠశాలలు....**

మండలంలోని వివిధ గ్రామపంచాయితీ,గిరిజన తాండలలో ఇప్పటికే పలు పాఠశాలలు మూతపడ్డాయి.ఇటివల మండలంలోని నర్సంపల్లి,పెద్దమాడ్గుల, ప్రాతమిక పాఠశాల మూతబడింది.గతంలో మండలంలోని కుభ్యతాండ, మక్తతాండ,జర్పులతాండ,దుబ్బతాండ, బావోజీతాండ,చెట్లగుటతాండ, పల్గుతాండ,పడమటితాండ,జంగావాయిలతాండ,గగ్యనగర్‌తాండ,దుబ్బతాండ,చిన్యతాండ,పుట్టగడ్డతాండ,జయరాంతాండ,బాలుతాండ,రాందుగ్యాల,గోప్యతాండ తదితర పాఠశాల మూతపడ్డాయి.వచ్చే విద్యా అకాడమీ లోనైనా గ్రామీణ,గిరిజన తాండలలో మూతపడిన పాఠశాలను పునరుద్దరించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

**పట్టించుకుని గత పాలకులు...**

మండలంలోని వివిధ గ్రామలలో పాఠశాలలు మూతపడుతుంటే గత పాలకులు ఎవరు పటించుకోలేదని విద్యార్థుల తల్లిదండ్రుల నుండి విమర్శలు ఉన్నాయి.కొన్ని గ్రామాలల్లో అంగన్‌వాడి చిన్నరులే ప్రాతమిక పాఠశాల విద్యార్థులుగా ఉన్నారు.ప్రజాప్రతినిధుల పర్యవేక్షణ లోపంమో,ఉపాధ్యాయులు పనితీరో తెలియదు కాని రోజురోజుకు ప్రభుత్వ విద్యకు విద్యార్థులు దూరం అవుతున్న విమర్శలు ఉన్నాయి.

# ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్గి ఉండాలి

- మేడ్చల్ జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ శ్రీనివాసులు
- ఆర్‌బిఐ ఆదేశాల మేరకు ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు



శామీర్‌పేటలో ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల సందర్భంగ విద్యార్థులతో ర్యాలీని ప్రారంభించిన శామీర్‌పేట మండల జడ్పీటిసి ఎం.అనితలాలయ్య,పాల్గొన్న ఎంపిడిఓ మమతబాయి, లీడ్‌బ్యాంక్ మేనేజర్ శ్రీనివాస్‌లు, తదితరులు

**శామీర్‌పేట, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త**

ఆర్థిక అక్షరాస్యతపై (డిజిటల్ లావాదేవీలపై) ప్రజలు, విద్యార్థులు అవగాహన కల్గి ఉండాలని మేడ్చల్ జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ ఐ.శ్రీనివాస్‌లు సూచించారు. మంగళవారం ఉదయం మండల కేంద్రమైన శామీర్‌పేట గ్రామంలో ఆర్‌బిఐ ఆదేశాల మేరకు జిల్లా లీడ్ బ్యాంక్ వారి ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలను పురస్కరించుకుని ప్రజల్లో చైతన్యం తీసుకరావటానికి విద్యార్థులతో ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీని శామీర్‌పేట మండల జడ్పీటిసి ఎం.అనితలాలయ్య, ఎంపిడిఓ మమతబాయి పాల్గొని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగ జిల్లా లీడ్‌బ్యాంక్ మేనేజర్ ఐ.శ్రీనివాస్‌లు మాట్లాడుతూ రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆదేశాల మేరకు ఈ నెల 26నుంచి మార్చి 1 వ తేదీ వరకు ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్థానిక హెడ్‌మాస్టర్ వేణు విద్యార్థులకు, స్థానికులకు ఆర్థిక క్రమశిక్షణ, అక్షరాస్యత, పొదుపు, డిజిటల్ లావాదేవీలు చేసే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. పిన్,పాన్‌కార్డు, ఓటిపి, సివివి నెంబరు, బ్యాంకు ఖాతా వివరాలను ఇతరులకు చెప్పవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీడ్‌బ్యాంకు మేనేజర్ శ్రీనివాస్‌లు, జడ్పీటిసి ఎం.అనితలాలయ్య, ఎంపిడిఓ మమతబాయి, ఎంపిటిసి డి.సాయిబాబు, ఎంఇఓ వసంతకుమారి, గ్రామపంచాయతీ కార్యదర్శి మౌనిక, సిబ్బంది, స్థానిక కెనరా, ఇండియన్, ఐడిబిఐ బ్యాంకుల అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఆర్ఎస్ ఫీజుల వసూలుతో ప్రజలపై భారం

- 1 లేదా 2 శాతం తీసుకుని చేయాలి : ఎంపిపి
- అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు అందాలి



మండల కార్యాలయంలో మాట్లాడుతున్న ఎంపిపి సుదర్శన్‌రెడ్డి, ఎంపిటిసిలు భాస్కర్‌రెడ్డి, రామారావు

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వం మార్చి 31వ తేదీలోగా ఎల్ఆర్ఎస్ రుసుము చెల్లించాలని ఆదేశాలు జారీ చేయడంతో ప్రజలపై భారం పడుతుందని ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండల పరిషత్ కార్యాలయంలోని తన చాంబర్‌లో మంగళవారం ఆయన ఎంపిటిసి సభ్యులు పులకంటి భాస్కర్‌రెడ్డి, నిరుడి రామారావుతో కలిసి మాట్లాడుతూ సంక్షేమ పథకాలను షరతులు లేకుండా అమలు చేయాలన్నారు. గృహజ్యోతి కింద 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్, మహాలక్ష్మి పథకం ద్వారా రూ.500లకు గ్యాస్ సిలిండర్‌లను కొత్త రేషన్‌కార్డులు జారీ చేసిన తర్వాతనే అమలు చేస్తే ఇంకా అర్హు లకు పథకం అందుతుందన్నారు. కాంగ్రెస్ సర్కార్ ఆదాయం కోసం 2020 సంవత్సరంలో ఎల్ఆర్ఎస్‌కు ధరఖాస్తు చేసుకున్న ప్లాట్ల యాజమానుల నుంచి పీజు వసూలు చేయడానికి ప్రయత్నం చేయడం భారం మోయడమే నని విమర్శించారు. గతంలో ఎల్ఆర్ఎస్‌ను రద్దు చేస్తాం, ఉచితంగా చేస్తామంటూ మాట ఇచ్చిన మంత్రులు ఇప్పుడు ఆదాయమే లక్ష్యంగా ఎల్ఆర్ఎస్ రుసుమును ప్రజలపై రుద్దడం సరికాదన్నారు. 1 లేదా 2 శాతం పీజు తీసుకొని పేద, సామాన్య ప్రజల స్థలాలను క్రమబద్దీకరణ చేసి ఎన్ఓసీలు జారీ చేయాలని డిమాండ్ చేశారు. 6 గ్యారెంటీలను అమలు చేస్తామని ప్రభుత్వం రెండింటిని అమలు చేసి మిగతా పథకాల కోసం ఆర్థిక వనరుల సేకరణలో భాగంగా మార్చి 31 లోగా ఎల్ఆర్ఎస్‌ను చెల్లించాలని ఆదేశాలు ఇవ్వడం ఉచిత పథకాలు అమలు చేస్తూ మరోవైపు వసూళ్లను చేపట్టి ప్రజలపై భారం వేస్తున్నారని ఆయన దుయ్యబట్టారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారిన వేళ



స్వయం పరిపాలన దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు

**కొడంగల్,ఫిబ్రవరి 27(ప్రభాతవార్త)**

మండల పరిధిలోని రావులపల్లి జడ్పీహెస్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవాని న్ ఘనంగా జరుపుకున్నారు. మంగళవారం పాఠశాలలో స్వయం పరిపాలన దినో్స తవంలో భాగంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు చక్కటి బోధనతో అలరించారు. కలెక్టర్‌గా కె.లక్ష్మీ,డీఓగా జీ.శ్రీకాంత్, హెచ్ఎంగా నందిని,పీటీగా అరుణ్‌కుమార్,ఆఫీస్ సబార్డినేట్‌గా విశాల్‌లు వ్యవహరించారు.అనంతరం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్వయం పరిపాలన దినోత్సవంలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్యామల బహుమతులు అందజేశారు. ప్రతిభ కనబర్చిన అరవిందకు మొదటి బహుమతి,మౌనిక రెండవ బహుమతి,రాజ్యలక్ష్మీకి తృతీయ బహుమతులు అందుకున్నారు.అలాగే సౌజన్య,శ్రీకాంత్‌రెడ్డి,నందినిలు ప్రథమ,ద్వితీయ,తృతీయ బహుమతులను ఉపాధ్యాయుల చేతుల మీదుగా అందుకున్నారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు అనంతలక్ష్మీ,ముత్యప్ప, అశోక్‌కుమార్,గీతా, నరేందర్,శ్రీవాణీ,శ్రీనివాస్,భ్రమరాంభ,శంకర్ విద్యార్థులు పాల్గొన్నారు.

## చౌదరిగూడలో ద్వాదశ జ్యోతిర్లింగ మహాపడిపూజ



పూజ కార్యక్రమంలో పాల్గొన్న శివ భక్తులు

**జిల్లెడు చౌదరిగూడ, ఫిబ్రవరి 27,(ప్రభాతవార్త):**

జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంలో మంగళవారం ద్వాదశ జ్యోతిర్లింగ మహాపడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామానికి చెందిన మున్నూరు చెన్నయ్య శివస్వామి గృహంలో గురుస్వామి కమ్మరి భూపాలచారి ప్రత్యేక పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. శివస్వాములు చేసిన భజనలు, భక్తి పాటలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. భక్తులు శివనామస్మరణ చేస్తు మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో శివ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ డ్రైవర్లకు లైసెన్సులు ఇవ్వండి



వినతిపత్రం అందజేస్తున్న కార్మిక సంఘం నాయకులు

**జిల్లెడు చౌదరిగూడ, ఫిబ్రవరి 27,(ప్రభాతవార్త):**

గ్రామ పంచాయితీ వాహనాలు నడుపుతున్న డ్రైవర్లకు ప్రభుత్వం ద్వార లైసెన్సులు ఇవ్వాలని గ్రామ పంచాయితీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు నర్సింహారెడ్డి, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్దుల జంగయ్యలు డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. గ్రామ పంచాయితీలో ట్రాక్టర్‌లకు ఇన్సురేన్సు చేయించాలని అన్నారు. గ్రామ పంచాయితీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని వారు పెర్కొన్నారు. గ్రామ పంచాయితీలలో పని చేస్తున్న కార్మికులు మృతి చెందితే 5లక్షల ఎక్స్‌గ్రెషిన అందజేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విరేష్, గోపాల్, రమేష్, పాపయ్య, అంజయ్య, జంగయ్య, ఇదమ్మ, బాలమ్మ, మైసమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం విజయవంతం



అవేర్ సంస్థ, పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్.

**షాద్‌నగర్, ఫిబ్రవరి 27, (ప్రభాతవార్త) :**

అవేర్ సంస్థ, పెన్షనర్స్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక పెన్షనర్స్ భవనంలో వైద్య శిబిరం నిర్వహించారు. కామినేని హాస్పిటర్, వాసన్ ఐకేర్ సంస్థల వైద్య సిబ్బంది చే నిర్వహించిన ఈ ఉచిత వైద్య శిబిరం సుమారు రెండు వందల మంది వైద్య పరీక్షలుచేయించుకున్నారు. ఈ సందర్భంగా అవేర్ సంస్థ ఛైర్మన్ మాధవన్ మాట్లాడుతూ... పెన్షనర్స్ సంక్షేమం కొరకు తన సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయని, ఏ అవసరం ఉన్న పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. పెన్షనర్స్ భవనంలో కంప్యూటర్లు, వాటి ఆపరేటర్‌ను నియమించుకోవడానికి అవకాశం కల్పిస్తే ఆ ఆపరేటర్‌కు ప్రతి నేల జీతం తమ సంస్థ నుంచి ఇవ్వడానికి సిద్దంగా ఉన్నామని ఆయన వివరించారు. అదేవిధంగా ఈ కార్యక్రమం విజయవంతం చేయడంలో కృషి చేసిన ప్రతిఒక్కరి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ తేజస్వీని, ప్రసన్న కుమార్, ఆశోక్‌రాజ్, వైద్య సిబ్బంది దేవేందర్, ఎం.జోష్న, వి.అనుష, వి.జ్యోతి, పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు రామారావు, ప్రధానకార్యదర్శి జనార్ధన్, జిల్లా ప్రధాన కార్యదర్శి సరాపు జగదీశ్వర్, జిల్లా కార్యవర్గ సభ్యులు దుగ్గు శేఖర్, సత్యనారాయణగౌడ్, మందారం నర్సింహులు, నాగేశ్వర్, స్వరాజ్‌బాబు, రమాదేవి, మహ్మద్ షబ్బీర్, బండారి శంకర్, మాణిక్యం, గోపాల్‌రావు, టీజేఏసీ నాయకులు కన్వీనర్ నక్క బాలరాజ్, రాము గోర్ల తదిరులు పాల్గొన్నారు.

## పోయిన సెల్‌ఫోన్‌ను బాధితుడికి అప్పగింత

**పెద్దేముల్, పిబ్రవరి 27, ప్రభాతవార్త:** పోయిన సెల్‌పోన్‌ను బాధితుడికి అప్పగించిన సంఘటన పెద్దేముల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.ఎస్ఐ గిరి తెలిపిన వివరాల ప్రకారం.. బషీరాబాద్ మండలం జీవన్గి గ్రామానికి చెందిన నితిన్ అనే వ్యక్తి 20 రోజుల క్రితం పెద్దేముల్ గ్రామానికి పని నిమిత్తం వస్తు తన సెల్‌పోన్‌ను పోగొట్టుకున్నాడు. ఈ మేరకు పెద్దేముల్ పోలీస్‌స్టేషన్‌లో పిర్యాదు చేయగా సీఈఐఆర్ యాప్ ద్వారా అతడివివరాలు నమోదు చేసుకొని సెల్‌పోన్‌ను ట్రాక్ చేసినట్లు చెప్పారు. ఇట్టి సెల్‌పోన్‌ను భాధితుడు నితిన్‌కు ఎస్ఐ గిరి మంగళవారం అప్పగించారు.ఎవరైన సెల్‌పోన్‌ను పోగొట్టుకున్నచో సీఈఐఆర్ యాప్ ద్వారా పోలీస్‌స్టేషన్‌లో పిర్యాదు చేసుకోవచ్చని ఎస్ఐ తెలిపారు.



సెల్‌పోన్‌ను అప్పగిస్తున్న ఎస్ఐ

# రాష్ట్రంలో ప్రభుత్వం మారింది..ఇక కార్మికుల తల రాతలు మార్చాలి

**-కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల సమస్యలు పరిష్కరించాలి**
**-కనీస వేతన జిఓలను సవరించి అమలు చేయాలి**
**-బిఎంఎస్ రాష్ట్ర కమిటీ మెంబర్ జయేందర్‌గౌడ్ డిమాండ్**
**-జిల్లా కలెక్టరేట్ వద్ద జరిగిన బిఎంఎస్ కార్మికుల ధర్నా**



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ వద్ద బిఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.ధనంజయ్యగౌడ్ ఆధ్వర్యంలో బిఎంఎస్ కార్మికుల ధర్నా జరిగిన దృశ్యం



.మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో ఎ.ఒ రాంమోహన్‌కు వినతిపత్రాన్ని అందజేస్తున్న రాష్ట్ర బిఎంఎస్ కమిటీ సభ్యులు టి.జయేందర్‌గౌడ్, జిల్లా కార్యదర్శి జి.ధనంజయ్యగౌడ్, సీనియర్ నాయకులు వెంకట్‌రెడ్డి, రాము, శ్రీధర్ తదితరులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,ఫిబ్రవరి 27, ప్రభాతవార్త**

రాష్ట్రంలో ప్రభుత్వం మారింది, ఇక కార్మికుల తల రాతలు కూడ మార్చాలని ప్రభుత్వాన్ని కోరుకుంటున్నామని, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, కనీస వేతన జిఓలను సవరించి అమలు చేయాలని, అసంఘటిత కార్మికులను రెగ్యులర్ చేయాలని బిఎంఎస్ రాష్ట్ర ఎక్జిక్యూటివ్ మెంబర్, సీనియర్ సిటిజన్స్ ప్రసిడెంట్ టి.జయేందర్‌గౌడ్ డిమాండ్ చేశారు. మంగళవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ వద్ద బిఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.ధనంజయ్యగౌడ్ ఆధ్వర్యంలో బిఎంఎస్ కార్మికుల ధర్నా జరిగింది. కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, కనీస వేతన జిఓలను సవరించాలని కాంట్రాక్టు కార్మికులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ నాయకులు, కార్మికులు నినాదాలు చేశారు. ఈ సందర్భంగ బిఎంఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు, సీనియర్ సిటిజన్స్ ప్రసిడెంట్ టి.జయేందర్‌గౌడ్ మాట్లాడుతూ ఇటీవల జరిగిన బిఎంఎస్ రాష్ట్ర మహాసభలలో తీర్మాణించిన కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ప్రధానంగ గత 12సంవత్సరాలుగా సవరణ చేయని కనీస వేతనాల జిఓలను సవరించి వెంటనే అమలు చేయాలని, అసంఘటిత రంగ కార్మికులను రెగ్యులర్ చేయాలని, సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని, కార్మికులందరికి సామాజిక భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అసంఘటిత కార్మికులందరికి ఇఎస్ఐ, ఇపిఎఫ్ సౌకర్యం కల్పించాలని ఆయన కోరారు. ఆటో డ్రైవర్లను కూడ రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని టి.జయేందర్‌గౌడ్ కోరారు. ఆర్టీసి ఉద్యోగులను, కాంట్రాక్టు కార్మికులను కూడ ఆదుకోవాలని ఆయన కోరారు. జిల్లా బిఎంఎస్ ప్రధాన కార్యదర్శి జి.ధనంజయ్యగౌడ్, బిఎంఎస్ కార్యదర్శి జె.శ్రీధర్‌లు మాట్లాడుతూ అసంఘటిత కార్మికుల సమస్యలను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే పరిష్కరించాలన్నారు. అంగన్‌వాడి, ఆశ వర్కర్ల, మధ్యాహ్నా భోజనం కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని వారు కోరారు. ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. గత 10సంవత్సరాలుగ అమలు చేయని స్ట్రీట్ వెండర్స్ చట్టాన్ని వెంటనే అమలు చేయాలన్నారు. రాష్ట్రంలో దారిమళ్లించిన 1004కోట్ల రూపాయల భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు నిధులను వెంటనే బోర్డులో జమచేయాలని అన్నారు. కార్మికుల ఇపిఎఫ్95 పెన్షన్‌ను వెంటనే 5000రూపాయలుగ అమలు చేయాలన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను నిలిపివేయాలని వారు డిమాండ్ చేశారు. విద్యుత్‌శాఖలో పనిచేస్తున్న ఆర్టిజన్‌లను రెగ్యులర్ చేయాలన్నారు. అసంఘటిత కార్మికులందరికి ఆయుష్మాన్ భారత్‌ను వర్తింప చేయాలని వారు ప్రభుత్వాని డిమాండ్ చేశారు. అసంఘటిత కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే కార్మిక కుటుంబాలు కూడ కదులుతాయని అన్నారు. రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం వచ్చిందని, కార్మికుల తల రాతలు కూడ మార్చాలని,న్యాయం చేయాలని వారు కోరారు. ఈ ధర్నా తరువాత కలెక్టరేట్‌లో ఎఒ రాంమోహన్‌ను బిఎంఎస్ నాయకులు కలిసి వినతిపత్రాన్ని అందజేసి కార్మికుల సమస్యలను పరిష్కరించటానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, ప్రధానమంత్రి నరేంద్రమోదీకి జిల్లా కలెక్టర్ ద్వారా తెలియజేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బిఎంఎస్ జాతీయ కార్యదర్శి వెంగళరావు, బిఎంఎస్ సీనియర్ నాయకులు వెంకట్‌రెడ్డి, బిఎంఎస్ ప్రభారి ఎ.రాము, జిల్లా ఉపాధ్యక్షులు ఉమాశంకర్,జిల్లా సహాయ కార్యదర్శులు కె.శ్రీని వాస్, కె.ధశరథ, వి.బాలేశ్, హెచ్ఎల్, హిల్‌టాన్, టుబాకో, సంరక్షణ్, ఐవిపై లీగ్, శ్రీరామ, సామ్రే, కార్మికులు సుమారు 52మంది వరకు పాల్గొన్నట్లు వారు తెలిపారు.

## హరితహారం లక్ష్యాలను అధిగమించేలా అధికారులు విధులు నిర్వహించాలి

**-మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 27, ప్రభాతవార్త**

హరితహారం-2024 సంవత్సరానికి లక్ష్యాలను అధిగమించేలా అధికారులు విధులు నిర్వహించాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ సూచించారు. మంగళవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో హరితహారం అంశంపై కలెక్టర్ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగ కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ హరితహారంలో గత సంవత్సరం ఇచ్చిన లక్ష్యాలకు అనుగుణంగ మొక్కలు నాటేందుకు ప్రణాళికలు సిద్దం చేసుకోవాలన్నారు. శాఖల వారీగ ఇచ్చిన లక్ష్యాలలో భాగంగ మొక్కలు నాటేందుకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. మొక్కలు నాటడానికి అవసరమైన స్థలాలను గుర్తించాలని, హరిత నిధిలో ఎన్ని మొక్కలు అందుబాటులో ఉన్నాయని అధికారులను అడిగి తెలుసుకున్నారు. గ్రామాలలో ఖాళీస్థలాలను గుర్తించి గ్రామపంచాయతీలకు ఇచ్చిన లక్ష్యాలకు అనుగుణంగ మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో డిఎఫ్ఓ జానకిరామ్, పరిశ్రమల శాఖ అధికారి, డిఆర్‌డిఒ సాంబశివరావు, ఉద్యానవన అధికారి నీరజగాంధి, మున్సిపల్ అధికారులు, మండల అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ గౌతమ్,పాల్గొన్న తదితరులు

## పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం



సహాయం అందిస్తున్న బిజెపి అధ్యక్షులు

**దోమ.పిబ్రవరి 27 ప్రభాతవార్త :**

పేద విద్యార్థులు ఇబ్బందులు పడకుండా శ్రద్దతో చదివి మంచి పేరు సంపాదించాలని దోమ మండల భారతీయ జనతాపార్టీ అధ్యక్షులు శేరిరాంరెడ్డి అన్నారు. మంగళవారం నాడు దోమ మండల పరిదిలోని పాలెపల్లి గ్రామములోని ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులకుకొండా మాధవరెడ్డి పౌండేషన్ ద్వారా ఒక్కొక్కరికి 2500 వేల చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భముగ ఆయన మాట్లాడుతూ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి పేద ప్రజలకు కొండంతా అండగా ఉంటుందన్ని రకాల సేవాకార్యక్రమాలు చేయడం జరుగుతుందని అన్నారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలలోచదివే పదవ తరగతి విద్యార్థులు ఎక్కువ మార్కులు సాదించినవారికి 3000 వేలు,పేద విద్యార్థులకు2500 రూపాయలు అందించడం జరుగుతుందని తెలిపారు.పేదలందరికి సేవ చేస్తున్న కొండా పౌండేషన్ వారికి ప్రజలందరు అదరిస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమములో పాలెపల్లి మాజి సర్పంచ్ యశోదతిరుపతి,బిజెపి మండల కార్యదర్శి నర్సిములు,గ్రామ పెద్దలు అజయ్‌కుమార్‌రెడ్డి,మల్లేశ్,పాఠశాల ప్రదానోపాధ్యాయులు యాదగిరి, కోఆర్డినేటర్ సురేశ్‌రాథోడ్,శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## అమ్మిన భూమిలోనే ఉండండి...బాధితులు వినతి

**దోమ.ఫిబ్రవరి 27 ప్రభాతవార్త.** ఇతరులకు మేము అమ్మిన భూమిలోనే వారు ఉండాలని దోమ మండల తిమాయపల్లి గ్రామ మహిళా రైతు చీమ మొగులమ్మ తెలిపారు.తిమాయపల్లి గ్రామంలో నేను 50) 1 సర్వేనెంబరులోని భూమి 2018 లో 1.09 భూమి ఇతరులకు అమ్మినట్లు తెలిపారు.కొన్న వ్యక్తి అట్టి సర్వేనంబరు కాకుండా సర్వేనంబరు 43 భూమి లొకి కబ్జాలోకి వచ్చేందుకు ప్రయత్నిస్తున్నారని తెలిపారు.ఈ విషయంపై మంగళవారం దోమ తహసీల్దార్‌కు పిర్యాదు చేసినట్లు తెలిపారు.

## షాబాద్ ఆర్టీసీ బస్టాండ్‌లో షాపింగ్ కాంప్లెక్స్ ఏర్పాటు ప్రణాళికలు

**-ఆర్టీసీ మహబూబ్‌నగర్ జిల్లా రీజినల్ మేనేజర్ శ్రీదేవి**



షాబాద్ ఆర్టీసీ బస్టాండ్‌ను పరిశీలిస్తున్న ఆర్ఎం శ్రీదేవి

**షాబాద్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :**

షాబాద్ ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో షాపింగ్ కాంప్లెక్స్‌ల ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు ఆర్టీసీ మహబూబ్‌నగర్ జిల్లా రీజినల్ మేనేజర్ శ్రీదేవి తెలిపారు. మంగళవారం షాబాద్ మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్‌ను సందర్శించారు. షాద్‌నగర్ ఆర్టీసీ బస్ డిపో పరిధిలోని షాబాద్, కొందుర్గు ఆర్టీసీ బస్‌స్టేజీ ఆవరణలో ఆర్థిక వనరులు పెంపొందించేందుకు అన్ని రకాలుగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. అవసరం మేరకు షాపింగ్ కాంప్లెక్స్‌లు కట్టనున్నామన్నారు. షాబాద్ బస్టాండ్ ఆవరణలో షాపింగ్ కాంప్లెక్స్‌లతో పాటు పెట్రల్ బంక్ ఏర్పాటుకు టెండర్ల సైతం నిర్వహించామన్నారు. ఆమె వెంబడి ఆర్టీసి అధికారులు, సిబ్బంది ఉన్నారు.

## సీసీ రోడ్ల నిర్మాణంలో నాణ్యత పాటించాలి



ఘట్‌కేసర్ ఇడబ్ల్యుఎస్‌కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ ఛైర్‌పర్సన్ పావనియాదవ్, వైస్‌ఛైర్మన్ మాధవరెడ్డి

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:**

సిమెంట్‌రోడ్ల నిర్మాణంలో నాణ్యత, ప్రమాణాలు పాటించి సకాలంలో పూర్తి చేయాలని మున్సిపల్ ఛైర్‌పర స్న్ ముల్లి పావని జంగయ్యయాదవ్ అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ 9వ వార్డులోని బాలాజీనగర్, ఇడబ్ల్యుఎస్‌కాలనీలో జరుగుతున్న సిమెంట్‌రోడ్ల నిర్మాణ పనులను వైఎస్‌ఛైర్మన్ పలుగుల మాధవరెడ్డితో కలిసి పరిశీలించారు. మున్సిపల్ సాధారణ నిధులు రూ.10 లక్షలతో పలు చోట్ల చేపట్టిన సిసి రోడ్ల పనులను పరిశీలించి నాణ్యత పాటించి క్యూరింగ్ సక్రమంగా చేయాలని సూచించారు. పట్టణంలోని పలు కాలనీల్లో అవసరమైన చోట్ల సిమెంట్ రోడ్లు వేసేందుకు నిధులు కేటాయించామని ఆమె తెలిపారు. వర్క్ఇన్‌స్పెక్టర్ సన్నీ, నాయకులు అబ్బగోని నాగరాజుగౌడ్, ఆనంద్ గౌడ్, ఎండి.నజీర్, సుబ్బారావు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరేణుకా ఎల్లమ్మ ఆలయంలో అన్నదానం

**-భారీ సంఖ్యలో పాల్గొన్న భక్తజనం**



శామీర్‌పేటలోని శ్రీరేణుకా ఎల్లమ్మ ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న భక్తజనం

**శామీర్‌పేట, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త**

శామీర్‌పేటలోని శ్రీరేణుకా ఎల్లమ్మ అమ్మవారి ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం జరిగింది. భారీ సంఖ్యలో భక్తులు విచ్చేసి అమ్మవారిని దర్శించుకుని అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. శ్రీరేణుకా ఎల్లమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలువురు దాతల చేయూతతో, సంఘ సభ్యుల ఆర్థిక సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శామీర్‌పేట ఉమ్మడి మండల ప్రజలు, భక్తులు, రాజీవ్‌రహదారిన వెళ్లె భక్తులు పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు.


వార్త VAARTHA CLASSIFIEDS CLASSIFIEDS వార్త VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, T. KANNAY KUMARI D/o. T.RAMCHANDER H.No.5-1-17, Shreedha Homes, Kachavani Singaram, Ghatkesar, VTC: Prathapsingaram, R.R.Dt-88 Changed My Name After My Marriage As KANYAKUMARI SHANKER RAO CHOWDARI.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.


## లిటిల్‌స్కాలర్స్ టెక్నో హైస్కూల్‌లో ఘనంగా స్వపరి పాలన



లిటిల్‌స్కాలర్స్ టెక్నో స్కూల్ యాజమాన్యంతో ఒకరోజు ఉపాధ్యాయ బృందం

**ఆమనగల్లు, ఫిబ్రవరి27, ప్రభాతవార్త:**

ఆమనగల్లు పట్టణం విద్యానగర్‌కాలనీలోని లిటిల్‌స్కాలర్స్ టెక్నో హైస్కూల్‌లో మంగళవారం విద్యార్థులు స్వపరి పాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు ఒకరోజు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలు భోధించి ఆకట్టుకున్నారు. సంప్రదాయ వస్త్రధారణతో ముస్తాబై పాఠశాలకు హాజరైన చిన్నారులు చూపరులను ఆకట్టుకున్నారు.స్వయంపాలనతో పాఠశాల్లో పండగ వాతావరణం నెలకొన్నది. విద్యార్థుల తల్లిదండ్రులతోపాటు ఇతరులు స్వయం పాలనను తిలకించి చిన్నారుల ప్రతిభాపాటవాలను కొనియాడారు. 80మంది విద్యార్థులు స్వయం పాలనలో పాల్గొన్నారు. వైష్ణవి, శ్రావిత, పూజ, వినయ్,శివ, అమూల్య, స్నేహిత్, శివకుమార్, చైతన్య,మహేశ్‌లు ప్రత్యేక హోదా ప్రతినిధులుగా అలరించారు. అనంతరం ముగింపు సమావేశం సంధర్భంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలలో పాలొని అలరించారు. అనంతరం ప్రతిభ కనబర్చిన ఒకరోజు ఉపాధ్యాయ బృందానికి బహుమతులు అందజేశారు. ముగింపు వేడుకలకు లిటిల్‌స్కాలర్స్ విద్యా సంస్థల చైర్మన్ చుక్క అల్లాజీగౌడ్, అకాడమిక్ అడ్వయిజర్ జిల్లెల సుదర్శన్‌రెడ్డి, పాఠశాల కరస్పాండెంట్ జిల్లెల సుజాతా సుదర్శన్‌రెడ్డి చుక్క సావిత్రి అల్లాజీగౌడ్‌లు హాజరై బహుమతులు అందజేశారు. ఈసందర్భంగా అల్లాజీగౌడ్, సుదర్శన్‌రెడ్డిలు మాట్లాడుతూ ఉపాధ్యాయ రంగం గౌరవం, బాధ్యతతో కూడిన వృత్తి అని, విద్యారంగంతోనే ఇతర రంగాలు ఆధారపడి ఉంటాయని వారు పేర్కొన్నారు. క్రమశిక్షణ, అంకితభావం ఉంటేనే ఉపాధ్యాయవృత్తికి న్యాయం చేయవచ్చని సూచించారు. భావిభారత పౌరులను ఉన్నతంగా తీర్చిదిద్దేది తరగతి గదిలోనే అని ఉద్ఘాటించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయబృందం శ్వేత, హైమావతి, స్వాతి, శ్రీజన్య, రాధిక, గీత, మమత, చలం, యాదయ్య, శ్రీశైలం, వెంకటేశ్వర్లు, తేజ, నందిని, లక్ష్మీ, మధుశ్రీ, నాగమణి, రాధిక, వరలక్ష్మి, ఝాన్సి, అలేఖ్య తదితరులు ఉన్నారు.

## పోలియోపై అవగాహన కల్పించండి



పోలియో చుక్కలపై అవగాహన సదస్సులో మాట్లాడుతున్న డాక్టర్ అమృత జోసేఫ్

**కొందుర్గు, ఫిబ్రవరి 27, (ప్రభాతవార్త) :**

పోలియో చుక్కల గూర్చి ఇంటింటికి వెళ్లి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని డాక్టర్ అమృత జోసేఫ్ కోరారు. మంగళవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పల్స్ పోలియో చుక్కల కార్యక్రమం నిర్వహణపై వైద్య సిబ్బందికి ఆశవర్కర్లకు ఏర్పాటు చేసిన శిక్షణ శిబిరంలో ఆమె అవగాహన కల్పించారు. పోలియో కేంద్రాలను శుభ్రం చేసుకోవాలని ఇంటింటి వెళ్లి 5 సంవత్సరాల లోను వయస్సు గల చిన్నారులను గుర్తించి పోలియో చుక్కలు వేయించేలా తల్లిదండ్రులను ప్రోత్సహించాలని డాక్టర్ కోరారు. పిల్లలకు జ్వరం ఉంటే చుక్కలు వేయరాదని సూచించారు. ఇతర రాష్ట్రాల నఉంచి వచ్చిన కుటుంబాలను గుర్తించి వారి పిల్లలకు తప్పక పోలియో చుక్కలు వేయాలని కోరారు. అందరినీ కలిసి ఉమ్మడి మండల్లాలో పోలియో చుక్కల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డాక్టర్ కోరారు. ఈ సమావేశంలో పీహెచ్ఎన్‌డీఏ లూదియ, మోర్లిన్, వైద్య సిబ్బంది ఆశ్వాక్, జాన్, స్వాతి,సులోచన, అరుణ, ప్రమీల, వరలక్ష్మీ, సరళ, సంధ్య కళమ్మ,ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## విద్యార్థులు కష్టంతో కాకుండా.. ఇష్టంతో చదవాలి

**-బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి అత్తెల్లి అనంతరెడ్డి**



విద్యార్థులకు చెక్కులను అందజేస్తున్న బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి అత్తెల్లి అనంతరెడ్డి.

**చేవెళ్ల, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :**

విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలని, అలా చదివి నప్పుడే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి అత్తెల్లి అనంతరెడ్డి అన్నారు. మంగళవారం చేవెళ్ల మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలోని బాల,బాలికల పాఠశాలలో, ప్రాథమిక కోన్నత పాఠశాలలో చేవెళ్ల మాజీ పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు రూ.2500ల చొప్పున చెక్కులను అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యనభ్యసించాలన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గాజులగూడం శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## వాటర్ ట్యాంక్ పనులు ప్రారంభం



వాటర్ ట్యాంక్‌ను ప్రారంభించిన లయన్స్ క్లబ్ ప్రతినిధులు

**కడ్తాల్,ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :**

లయన్ చెన్నకిషన్‌రెడ్డి సహకారంతో కడ్తాల్ మండల కేంద్రంలో హనుమాన్ ఘాట్ దేవస్థానానికి వాటర్ ట్యాంక్, గ్రిల్స్ ప్రారంభించారు. అనంతరం కడ్తాల్ పట్టణంలో లయన్ చెన్నకిషన్‌రెడ్డి సహకారంతో నిర్మించిన పార్కు, లయన్ క్లబ్ ఆఫ్ ఆమన్‌గల్ రాష్ట్ర ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆసుపత్రి, కంటి పరీక్ష కేంద్రాన్ని గవర్నర్ సందర్శించి ప్రశంసించడం జరిగింది. కార్యక్రమంలో ఎల్‌సిఐఎఫ్ ఏరియా లీడర్ లయన్ సందడి నరేందర్‌రెడ్డి, డిస్ట్రిక్ట్ క్యాబినెట్ ట్రెజరర్ లయన్ ఎంఇవి చారి, పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ చెన్నకిషన్‌రెడ్డి, డిస్ట్రిక్ట్ లీడర్లు సురేష్, జగనన్న, రమేష్, చంద్రబాబు, దేవేంద్రబండారి, లైన్ ప్రెసిడెంట్ యాచారం వెంకటేశ్వర్లు గౌడ్, సెక్రెటరీ గోవర్ధన్‌రెడ్డి, ట్రెజరర్ వెంకటయ్య, లయన్స్ డిస్ట్రిక్ట్ వైస్ గవర్నర్ లయన్ డా. మహేంద్రకుమార్‌రెడ్డి, కె. ఓంకార్, ఎం. అంజయ్య, కె. రామ్‌రెడ్డి, రీజియన్ ఛైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, లింగయ్య, శ్రీనివాస్, పిఆర్ఓ ఎంఏ పాషా, లక్ష్మారెడ్డి, బిచ్చనాయక్ పాల్గొన్నారు.

## నాణ్యతతో సీసీ రోడ్డు పనులను చేపట్టాలి

**-కలెక్టర్ నారాయణరెడ్డి**



సీసీ రోడ్డు పనులను పరిశీలిస్తున్న కలెక్టర్ నారాయణరెడ్డి

**బొంరాస్‌పేట్, ఫిబ్రవరి27, ప్రభాతవార్త ః**
వికారాబాద్ జిల్లా కలెక్టర్ సి నారాయణరెడ్డి బొంరాస్‌పేట్ మండలం మెట్లకుంట గ్రామంలో సీసీ రోడ్డు పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సీసీ రోడ్ల నిర్మాణం నాణ్యతతో నిర్మించాలని పంచాయతీరాజ్ అధికారులకు ఆయన సూచించారు. జిల్లాలో మంజూరైన సీసీ రోడ్ల నిర్మాణ పనులను వేగవంతంగా నిర్దేశించిన సమయంలోపు పూర్తిచేయాలని అధికారులకు తెలిపారు. జాతీయ ఉపాధిహామీ పథకంలో భాగంగా 15 లక్షల రూపాయలతో మెట్లకుంట గ్రామంలో సీసీ రోడ్ల పనులను చేపట్టడం జరిగిందన్నారు. కార్యక్రమంలో జిల్లా పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ శ్రీరాములు, డిఈ సుదర్శన్‌రావు, ఎఈ సురేందర్ రెడ్డి, కార్యదర్శి, మాజీ సర్పంచ్ నారాయణ, బాబ పాల్గొన్నారు.

## గవర్నర్ తమిళి సైని కలిసిన రాష్ట్ర ఆర్థిక సంఘం కమిషన్ సభ్యులు



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి27, ప్రభాతవార్త :**
ఇటీవల తెలంగాణ రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్‌గా సిరిసిల్ల రాజయ్య, సభ్యులుగా రమేష్ మహారాజ్, సుధీర్ రెడ్డి, నెహ్రూ మాలోత్‌లు నియమితులైన సందర్భంగా మంగళవారం గవర్నర్ తమిళి సైని రాజభవన్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సభ్యులతో పాటు కమిషనర్ స్మిత సబర్వాల్ కూడా ఉన్నారు.

## మహిళలకు ఉచిత శిక్షణ

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి27, ప్రభాతవార్త :**
గ్రామీణ మహిళలకు కాస్ట్యూమ్స్ ఇమిటేషన్, వన్‌గ్రామ్ జ్యువెలరీ తయారీలో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు లీడ్ బ్యాంక్ మేనేజర్ రాంబాబు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యూనియన్ బ్యాంక్, జిఎంఆర్ వరలక్ష్మీ ఫౌండేషన్, స్వర్ణ భారత్ ట్రస్ట్ (ముచ్చింతల్) సంయుక్తంగా ఫిబ్రవరి 28నుండి 13 రోజుల పాటు ఉచితంగా శిక్షణ ఇవ్వబడుతుందని ఆయన తెలిపారు. శిక్షణకై ఆసక్తిగల మహిళలు 19 నుండి 45 సంవత్సరాల వయస్సులోపు ఉండాలని ఆయన తెలిపారు. శిక్షణ సమయంలో ఉచిత హాస్టల్ వసతి, భోజన సౌకర్యం, యూనిఫారంతో పాటు టూల్ కిట్స్ కూడా ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. జ్యువెలరీ శిక్షణకు దరఖాస్తు చేసుకునే మహిళలు రేషన్ కార్డు, ఆధార్ కార్డు, పాస్ పోర్ట్ సైజు ఫోటోలతో జిఎస్ఆర్ కృష్ణ, డైరెక్టర్ యూనియన్ బ్యాంక్, స్వర్ణ భారత్ ట్రస్ట్, ముచ్చింతల్, రంగారెడ్డి జిల్లాలో సంప్రదించవచ్చని తెలిపారు. ఏదేని సమాచార నిమిత్తం 9391487797, 9177141712, 6301890681, 9618534720 నంబర్ల ద్వారా పొందవచ్చని ఆయన తెలిపారు.

**జెండా ఊపి ర్యాలీని ప్రారంభించిన ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి**



మూడూరు మండలం మన్నేగూడ చౌరస్తాలో జెండాఊపి ర్యాలీని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి తదితరులు

**పూడూరు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :**
చేవెళ్లలో మంగళవారం సిఎం రేవంత్‌రెడ్డి నిర్వహించిన కాంగ్రెస్‌పార్టీ బహిరంగ సభకు పూడూరు మండలంనుండి పార్టీ శ్రేణులు భారీగా తరళి వెళ్లాయి. ఈ సందర్భంగా మండల పరిధిలోని మన్నేగూడ చౌరస్తాలో సిఎం బహిరంగ సభకు వెళ్లే వాహనాల భారీర్యాలీని పరిగి ఎమ్మెల్యే, వికారాబాద్‌జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు టి రామ్మోహన్‌రెడ్డి పార్టీజెండాను ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ సతీష్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు సురేందర్‌ముదిరాజ్, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శులు రాకంచెర్ల పెంటయ్య, కండ్లపల్లి శ్రీనివాస్, మంచన్‌పల్లి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిటిసి లక్ష్మణ్, ఆయా గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**కడ్మూరులో చుక్కబోనంతో ముగిసిన బీరప్ప ఉత్సవాలు**



పూడూరు మండలం కడ్మూరులో బీరప్ప ఉత్సవాల్లో పాల్గొన్న ఒగ్గు కళాకారులు, భక్తులు

**పూడూరు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :**
పూడూరు మండలం పరిధిలోని కడ్మూరు గ్రామంలో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న మల్లన్న, బీరప్ప దేవాలయాల ఉత్సవాల్లో భాగంగా చివరిరోజు మంగళవారం సాయంత్రం బీరప్ప స్వామివారి చుక్కబోనంతో ఉత్సవాలు ముగిశాయి. ఉదయం బీరప్పస్వామివారి నాగవెల్లి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఒగ్గు కళాకారులు (బీర్లవారు) స్వామివారి కథను భక్తులకు కళారూపాల ద్వారా వినిపించి, పాల్గొన్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఉత్సవ కార్యక్రమాలకు సహకరించిన భక్తులను ఆలయకమిటి సభ్యులు సన్మానించారు.

## నేడు పూడూరు మండల సర్వసభ్య సమావేశం

**పూడూరు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :**
ఈనెల 28వతేదీ బుధవారం (నేడు) పూడూరు మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు మండల పరిషత్తు సూపరింటెండెంట్ వరలక్ష్మీ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11గంటలకు స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో నిర్వహించే ఈ సమావేశానికి మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన ఎంపిటిసిలు, సంబంధిత అధికారులు, పంచాయతీ కార్యదర్శులు సమాలంలో హాజరై జయప్రదం చేయాలని కోరారు.

# పోలేపల్లి ఎల్లమ్మ బ్రహ్మోత్సవాలు..జాతరకు సర్వం సిద్ధం

- -29నుండి బ్రహ్మోత్సవాలు పల్లకిసేవ ప్రారంభం
- -మార్చి 1న సిడె, 2శనివారం రథోత్సవం
- ఏర్పాట్లు పూర్తి చేసిన ఆలయకమిటీ
- -ఇతర రాష్ట్రల నుండి అధిక సంఖ్యలో భక్తులు హాజరు
- -దేవాలయ కమిటీ చైర్మన్ ఏదుల జయరాములు



బ్రహ్మోత్సవాలు, జాతర కోసం ముస్తాబుచేసిన దేవాలయం.



పోలేపల్లిలో రేణుక ఎల్లమ్మ దేవత.

**బొంరాస్‌పేట్, ఫిబ్రవరి27, ప్రభాతవార్త ః**
స్వయంభువుగా వెలసిన పోలేపల్లి రేణుక ఎల్లమ్మ ఆలయం జాతరకు ముస్తాబయ్యింది. దుద్యాల్ మండలం పోలేపల్లి గ్రామంలో కొలువైన రేణుక ఎల్లమ్మ ఆలయ బ్రహ్మోత్సవాలు, జాతర ఈ నెల 29వ తేది నుండి ప్రారంభమై మార్చి 4వ తేది వరకు కొనసాగనున్నాయి. బొంరాస్‌పేట్, దుద్యాల్ మండలాలు, రాష్ట్రంలోని వివిధ జిల్లాలతోపాటు, ఇతర రాష్ట్రలు ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్రకు చెందిన భక్తులు అధికసంఖ్యలో అమ్మవారిని దర్శించుకునేందుకు వస్తారు. భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించి భక్తిశ్రద్ధలతో తమ మొక్కులను చెల్లించుకుంటారు. ఈ నెల 29 నుండి బ్రహ్మోత్సవాలు పల్లకిసేవ ప్రారంభం జాతరలో ప్రధాన ఘటం మార్చి 1న సిడె కార్యక్రమం, శనివారంరథోత్సవం నిర్వహిస్తారు. జాతర అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని ఆలయ కమిటీ చైర్మన్ ఏదుల జయరాములు, మేనేజర్ రాజేందర్‌రెడ్డి తెలిపారు. జాతరకు వచ్చే భక్తుల సౌకర్యం కోస్గి, పరిగి, తాండూర్, నారాయణపేట్ ఆర్టీసీ డిపోల నుండి ప్రత్యేక బస్సులను నడుపుతారు.

**-రేణుక ఎల్లమ్మ దేవత స్థల పురాణం ః**
పోలేపల్లి గ్రామానికి సమీపంలో ఒకరైతు పొలము దున్నతుండగా లోతుగా పొలము తెగనందుకు ఆ రైతు నాగలిపై బరువు కొరకు రాయికోసం వెతగగా పక్కన ఒక పొడవుగా ఉన్న రాయి కన్పించడంతో నాగలిపై పెట్టి పొలము దున్నడం సాయంత్రం సమయంలో నాగలితోపాటు రాయిని అదే పొలములో వదిలి ఇంటికి వెళ్ళిపోతాడు. రైతు ఉదయం వచ్చి చూడగా రాయి కనిపించలేదు. దానిని వెతకగా గతంలో తెచ్చిన స్థానంలో ఉండడంతో మళ్ళీ తెచ్చి నాగలిపై పెట్టి పొలమును దున్ని సాయంత్రం సమయంలో రైతు ఇంటికి వెళ్ళిపోయాడు. మళ్ళీ ఉదయం వచ్చిచూడగా రాయి అక్కడ కనిపించకపోవడంతో రాయిని ఎవ్వరు తీస్తున్నరో తెలుసుకోవాలని ఆ రైతు తన చిటికెనవేలును కోసుకొని పొలము దగ్గర కావలి ఉండగా రాత్రి 12గంటల సమయంలో నాగలికి కట్టిన విగ్రహం అందమైన దేవతగా రూపము దాల్చి తెల్లనిబట్టలు ధరించి గతంలో ఉన్నస్థానముకు వచ్చి రాయిగా మారుతుంది. అమ్మవారిని చూసిన రైతు తన జన్మ పావనమైందని అనుకుంటూ గ్రామంలో ఉన్న పెద్దలకు ఈ విషయంను తెలుపడంతో వారు నమ్మలేదువారికి ప్రత్యేక్షంగా చూపించడం కోసం మరుసటి రోజు రాత్రి అక్కడికి అందరిని తీసుకు వెళ్ళి కావలి కాస్తుండగా రాయి దేవతగా మరడం, రాయి అదేస్థానంలోకి వెళ్ళడం చూసిన గ్రామపెద్దలు అక్కడ అమ్మవారికి ఒక చిన్న గుడిని నిర్మించడం జరిగింది.

**-జాతరకు ఏర్పాట్లు పూర్తి ః**
ఐదదురోజులు నిర్వహించే పోలేపల్లి రేణుక ఎల్లమ్మ బ్రహ్మోత్సవాలు, జాతరకు అన్ని ఏర్పాట్లు పూర్తి. జాతర మైదానంలో తాగునీరు, వాహనాల పార్కింగ్‌తోపాటు ఇతర సౌకర్యల కోసం ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగింది.

**-29న పల్లకి సేవ ః**
ఈ నెల 29వ తేది గురువారం రాత్రి 10గంటలకు అమ్మవారి ఉత్సవవిగ్రహన్ని పల్లకిలో ఉంచి ఊరేగింపుగా జాతర ప్రాంగణంలోని ప్రధాన దేవాలయంకు తీసుకురావడంతో ఉత్సవాలు ప్రారంభం అవుతాయి.

**-మార్చి 1న సిడె కార్యక్రమం ః**
రేణుక ఎల్లమ్మ జాతరలో మార్చి 1వ తేది శుక్రవారం ప్రధాన ఘటం సిడె సాయంత్రం 4గంటలకు నిర్వహిస్తారు. సిడెను ప్రత్యేకంగా తయారు చేయించి రథంకు పొడవైన కట్టెకు చివరన కట్టిన తొట్టెలలో ఆమ్మవారి విగ్రహన్ని ఉంచి దేవాలయం చుట్టూ ఐదుసార్లు ప్రదక్షిణలు చేస్తారు. సిడె కార్యక్రమంను చూసేందుకు మన రాష్ట్రంతోపాటు ఇతర రాష్ట్రలకు చెందిన భక్తులు అధికసంఖ్యలో తరలివస్తారు.

**-మార్చి 2న రథోత్సవం కార్యక్రమం ః**
మార్చి 2వ తేది శనివారం పూలతో ముస్తాబుచేసిన రథంపై అమ్మవారి విగ్రహన్ని ఉంచి జాతరమైదానంలో సాయంత్రం సమయంలో రథోత్సవం కార్యక్రమం నిర్వహిస్తారు. 3వ తేది ప్రత్యేక పూజలు, 4వ తేది అమ్మవారికి ప్రత్యేక పూజల అనంతరం సాయంత్రం అమ్మవారి ఊరేగింపుతో ఉత్సవాలు ముగుస్తాయి.

## పరిగి డిఎస్పీ కరుణ సాగర్‌రెడ్డిని వెంటనే సస్పెండ్ చేయాలి



**తాండూరు టౌన్ ఫిబ్రవరి27, ప్రభాతవార్త :**
భూవివాదంలో జోక్యం చేసుకొని అధికార పార్టీ నాయకులతో అంటకాగుతూ బాధితుడు అయూబ్ అనే వ్యక్తిని బెదిరించి, ఖాస్తూ విడిపించి అధికార పార్టీ భూకబ్జాదారులకు భూమి కబ్జా ఇప్పించి అవినీతి అక్రమాలకు పాల్పడిన పరిగి డిఎస్పీ కరుణ సాగర్ రెడ్డిని వెంటనే సస్పెండ్ చేయాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం తాండూరు పట్టణంలో ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఛలో ఎస్పీ కార్యాలయం ముట్టడి కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా సిపిటియూ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షుడు, కార్యదర్శి బుగ్గప్ప, ఎం. వెంకటయ్య, ఎస్సీ, ఎస్టీ, బిసి మైనార్టీ హక్కుల పోరాట సంఘం జిల్లా అధ్యక్షుడు చంద్రయ్యలు మాట్లాడుతూ.... దోమ మండలం, ఉదన్ రావ్‌పల్లి గ్రామానికి చెందిన సయ్యద్ అయూబ్ అనే వ్యక్తి తిమ్మాయిపల్లి గ్రామ రెవెన్యూ పరిధిలో సర్వే నెంబర్ -50/ఎ/1లో విస్తీర్ణం 1-9 ఎకరాలు 2018లో కొనుగోలు చేసి ఆరు సంవత్సరాలుగా ఖాస్తులో ఉన్నారు. కాని అధికార పార్టీ కాంగ్రెస్ నాయకులు అనుచరులు కొందరు అయూబ్ భూమిని పరిగి డిఎస్పీ కరుణ సాగర్ రెడ్డి, అప్పటి దోమ ఎస్సై రవి సహకారంతో అక్రమంగా కబ్జా చేశారు. బాధితుడు దోమ పోలీస్ స్టేషన్ వెళ్లి ఫిర్యాదు చేయగా అప్పుడున్న ఎస్ఐ రవి కనీసం ఫిర్యాదు కూడా తీసుకోలేదని అన్నారు. డిఎస్పీకి దగ్గరికి వెళ్తే ఆ కబ్జా చేసి వాళ్లు అధికార పార్టీ అనుచరులు మేమేం చేయలేము అని అధికార పార్టీ నాయకునిలా మాట్లాడాడం సిగ్గుచేటని అన్నారు. నాయకులు చట్టావిరుద్ధంగా కబ్జాలు చేసే వారితో కుమ్మకై బాధితులకు అన్యాయం చేస్తున్నాడు, ఒక వేళ అధికార పార్టీ నాయకులు భయపడితే ఉద్యోగానికి రాజీనామా చేసి ఇంటి దగ్గర కూర్చోవాలని అన్నారు. ఈలాంటి చట్టావ్యతిరేక కార్యకలపాలు చేస్తున్న పరిగి డిఎస్పీ కరుణ సాగర్ రెడ్డిపై వెంటనే చర్యలు తీసుకోకపోతే మార్చి 4న ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో వికారాబాద్ ఎస్పీ కార్యాలయం ముట్టడిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ నాయకులు బలరాం, నరేష్, దళిత సేన రాజు, జైభీమ్ నాయకులు నరేష్, రవి, కులసమానతల నిర్ములన సమితి నాయకులు వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## అవకాశాలిస్తే అద్భుతాలు సృష్టిస్తారు

- పిఆర్టీయు మండల శాఖ అధ్యక్షులు డాక్టర్ వర్కాల పరమేష్
- ఆకట్టుకున్న చంద్రాయన్ సోలార్ సిస్టమ్ ప్రదర్శన
- వైజ్ఞానిక ప్రదర్శనలతో అలరించిన చిన్నారులు



వైజ్ఞానిక ప్రదర్శనలతో చిన్నారులు, ఉపాధ్యాయులు

**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:**
చిన్నారులకు ప్రోత్సహించి వారికి అవకాశాలు కల్పిస్తే అద్భుతాలు సృష్టిస్తారని పిఆర్టీయు ఇబ్రహీంపట్నం మండల శాఖ అధ్యక్షులు డాక్టర్ వర్కాల పరమేష్ అన్నారు. జాతీయ సైన్స్ డే సందర్భంగా ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ కేంద్రం వెంకటరమణా కలనీలోని ప్రభుత్వ ప్రథమిక పాఠశాలలో ముందస్తుగా మంగళవారం చిన్నారులు వైజ్ఞానిక ప్రదర్శనలు ప్రదర్శించారు. చిన్నారులు తమ స్థాయికి మంచిన ప్రదర్శనలు చంద్రాయన్ సోలార్ సిస్టమ్, ఫోటో సింథసిస్, సీడ్ జర్మినేషన్, సిగ్నలింగ్ సిస్టమ్, జంక్ ఫుడ్ పట్ల ఆరోగ్యానికి జరిగే ప్రమాదాలు, సోషల్ మీడియా పట్ల జరిగే ప్రమాదాలు వంటివి ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పిఆర్టీయు ఇబ్రహీంపట్నం మండల శాఖ అధ్యక్షులు డాక్టర్ వర్కాల పరమేష్ మాట్లాడుతూ.. విద్యార్థులకు ప్రాథమిక స్థాయి నుండి శాస్త్రీయమైన జ్ఞానం పెంపొందించేందుకు ఇలాంటి సైన్స్ ప్రదర్శలు అవసరమని పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలను ప్రోత్సహిస్తున్న ఉపాధ్యాయులను అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రదానోపాధ్యాయులు సురేష్, ఉపాధ్యాయులు నర్సింహ్మా, దీపిక, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వెంకట్ రెడ్డి, ఉపాధ్యాయులు బీరప్ప, ఆనంద్ కుమార్, గోవర్ధన్, మహేష్, హరిప్రసాద్ తదితరులున్నారు.

**సమస్యలు పరిష్కరించాలని మేయర్‌కు వినతి : కార్పొరేటర్ సుభాష్‌నాయక్**



సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రం సమర్పిస్తున్న కార్పొరేటర్ సుభాష్‌నాయక్, కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు

**బోడుప్పల్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 2వ డివిజన్ కాకతీయ నగర్, ధరణి కాలనీలలో నెలకొన్న భూగర్భ డ్రైనేజి, సీసీ రోడ్డు సమస్యలను త్వరగా పరిష్కరించాలని కార్పొరేటర్ కే. సుభాష్‌నాయక్ కోరారు. ఈ సందర్భంగా సుభాష్‌నాయక్ ఆధ్వర్యంలో కాకతీయ కాలనీ అధ్యక్షులు భాగ్య లక్ష్మి, ధరణి కాలనీ అధ్యక్షులు ప్రకాష్‌లతో కలిసి మేయర్ జక్క వెంకట్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. అనంతరం మేయర్ మాట్లాడుతూ నగర ప్రజలకు మౌళిక సదుపాయల కల్పనే లక్ష్యంగా భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా సిసి రోడ్డు, భూగర్భ డ్రైనేజి, ఇతర నిర్మాణ పనులు ప్రణాళిక బద్దంగా చేపడుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఏంపల్ల అనంతరెడ్డి, నాయకులు లేతాకుల రఘుపతిరెడ్డి, కాకతీయనగర్ జనరల్ సెక్రటరీ యాదగిరి, ధరణి కాలనీ జనరల్ సెక్రటరీ తండా శ్రీనివాస్, సురేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, వాసునాయక్, సందీప్, బద్రునాయక్, వేణు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి



ఇంటర్ పరీక్షా ఏర్పాట్లను పరిశీలిస్తున్న సూపరిండెంట్

**కొడంగల్, ఫిబ్రవరి 27ప్రభాతవార్త**
కొడంగల్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్న ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లను పూర్తి చేసినట్లు కళాశాల సూపరిండెంట్ మధుసుదన్‌రెడ్డి తెలిపారు. బుధవారం నుంచి ప్రారంభమైయ్యే ఇంటర్ పరీక్షలకు సంభందించి ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 638 మంది విద్యార్దులు, అలాగే ద్వితీయ సంవత్సరంలో 506 మంది విద్యార్దులతో పాటు 59 మంది విద్యార్దులు పరీక్షలు హాజరుకానున్నట్లు తెలిపారు. ఉదయం 9గంటల నుంచిమధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలను నిర్వహిస్తామని చెప్పారు. పరీక్ష సమయం కంటే అరగంట ముందే విద్యార్దులు పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని విద్యార్దులకు సూచించారు.

## హామీల అమలుకు పెద్దపీట



చేవేళ్ళ బహిరంగ సభకు బయలు దేరిన కాంగ్రెస్ పార్టీ, నాయకులు

**కోట్‌పల్లి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త;**
తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీల అమలుకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని కోట్‌పల్లి మాజీ సర్పంచు నక్కల విజయలక్ష్మి, పెద్దెముల్ మాజీ జట్పీటీసీ అంజయ్య అన్నారు. మంగళవారం నాడు కోట్‌పల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు కలిసి జెండా ఊపి వారు మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి రాగనే వచ్చిన రెండు రోజుల్లోనే ఆరోగ్య శ్రీ పథకం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, కల్పించిందన్నారు. నేడు చేవేళ్ళలో జరిగే బహిరంగ సభలో మహిళకు రూ,500, వందలకే గ్యాస్ సిలిండర్, 200, యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ పథకాలను అమలు ప్రవేశ పెట్టడం జరుగుతుందని వారు పేర్కొన్నారు, ఈకార్యక్రమంలో నాయకులు నక్కల బందయ్య, తదితరులు పాల్గోన్నారు,

## ఘనంగా ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్టాపన



ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

**కొడంగల్ రూరల్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్తః**
కొడంగల్ పట్టణంలోని కార్గిల్ కాలనీలో మంగళవారం ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపనను ఘనంగా నిర్వహించారు. సోమవారం ఆంజనేయస్వామి విగ్రహంతో పట్టణంలో ఊరేగింపుగా వచ్చి ఆలయానికి చేరుకున్నారు. మంగళవారం ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్టాపనతో పాటు నవగ్రహల ప్రతిష్టాపనను పూజా కార్యక్రమాలతో చేపట్టారు. విగ్రహ ప్రతిష్టాపనలో మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు మాజీ ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు. ఆలయంలో భజన కార్యక్రమాలతో మారుమోగించారు.

## నేటి నుంచి ఇంటర్ పరీక్షలు

**-నిమిషం లేటు అయిన నో ఎంట్రీ**



హాల్ టికెట్ నెంబర్లు వేస్తున్న కళాశాల సిబ్బంది

**పెద్దేముల్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:**
ఈ నెల 28న నేటి నుంచి ఇంటర్ పరీక్షలు నిర్వహించనున్నట్లు పెద్దేముల్ జూనియర్ కళాశాల చీఫ్ సూపరింటెండెంట్ రమేష్, డిపార్ట్‌మెంట్ అధికారియం, వెంకన్న, జూనియర్ అసిస్టెంట్ టి, అనిల్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి నుంచి మార్చి 16 వరకు పరీక్షలు కొనసాగనున్నట్లు చెప్పారు. ఉదయం 9-00 గంటల నుంచి మద్యాహ్నం 12-00 గంటలకు పరీక్షలుకొనసాగనున్నట్లు చెప్పారు. మొత్తం విద్యార్థులు 2691కి గాను మొదటి సంవత్సరం విద్యార్థులు 1377, రెండవ సంవత్సరం విద్యార్థులు 1314, ఒకేషనల్ మొదటి సంవత్సరము విద్యార్థులు 33, రెండవ సంవత్సరము విద్యార్థులు 26 మంది పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. నిమిషం లేటు అయిన పరీక్ష హాల్‌లోకి వదిలే ప్రసక్తేలేదని తేల్చిచెప్పారు. పరీక్ష కేంద్రము వద్ద 144 సెక్షన్ విధించినట్లు తెలిపారు. విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా పరీక్షలు ప్రశాంతంగా రాసి ఉత్తమ ఫలితాలను సాధించాలని ఆకాంక్షించారు.

## చేవెళ్ల సభకు భారీగా తరలిన మండల నాయకులు



**చౌడపూర్ ఫిబ్రవరి27, ప్రభాతవార్త :**
చేవెళ్లలో తలపెట్టిన గృహజ్యోతి, మహలక్ష్మీ, పథకాల ప్రారంభోత్స కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభకు, చౌడపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎల్పటి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో భారీగా మండల నాయకులు, కార్యకర్తలు ర్యాలీగా తరలివెళ్లారు. బహిరంగ సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ద్వారా 6 గ్యారంటీల్లో గృహజ్యోతి, మహలక్ష్మి పథకాలు ప్రారంభిస్తారని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి కట్టుబడి ఉందని మండల అధ్యక్షుడు అశోక్ తెలిపారు.

## బాధితుడికి ఆర్థిక సహాయం అందజేత



రాజీవ్ గృహకల్ప కాలనీలో అనారోగ్యానికి సంజయ్‌కుమార్‌కు పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందజేస్తున్న సన్‌రైస్ ఛారిటబుల్ ట్రస్టు అధ్యక్షుడు సుందర్‌రావు తదితరులు.

**ఘట్‌కేసర్ రూరల్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:**
పోచారం మున్సిపల్ రాజీవ్ గృహకల్ప కాలనీకి చెందిన నిరుపేద జర్నలిస్టు సంజయ్‌కుమార్‌కు కిడ్నీలు ఫెయిల్ అయినందున వైద్యఖర్చుల నిమిత్తం సన్‌రైస్ ఛారిటబుల్ ట్రస్టు వారు మంగళవారం పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసినట్లు తెలిపారు. బాధితుడు సంజయ్‌కుమార్‌కు ఇటీవల రెండు కిడ్నీలు ఫెయిల్ కావడంతో దయాలసిస్ చేయించుకుంటున్నందున వైద్య ఖర్చుల నిమిత్తం సన్‌రైస్ ఛారిటబుల్ ట్రస్టు వారు పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు అధ్యక్షుడు సుందర్‌రావు, సభ్యులు శ్రీకాంత్, ఐలయ్య, వీరారెడ్డి, అనిల్‌కుమార్ సింగ్, వి. లింగస్వామి, స్ఫూర్తి ఆర్గనైజేషన్ అధ్యక్షుడు కుంటోళ్ల యాదగిరి, ప్రధాన కార్యదర్శి కంది సత్యనారాయణ, లంబరాజు, తాల్కరాములు, బి. నర్సింగ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ సీతారామాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట

**బోడుప్పల్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 18వ డివిజన్ పార్వతినగర్, న్యూ శ్రీరామ్‌నగర్ కాలనీలోని శ్రీ సీతారామాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట, ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం ఈ నెల 29వ తేది ఉదయం 9 గంటలకు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఆలయ నిర్మాణానికి ఎంతగానో సహకరించి ఇంతటి మహత్తర కార్యక్రమం అద్భుతంగా విజయవంతం చేయడానికి అహర్నిశలు కృషి చేసిన కార్పొరేటర్ కుర్ర శాలిని శ్రీకాంత్‌గౌడ్ దంపతులు, సీతారామంజనేయ కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శంచి తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని కోరారు.